


# నవభూమి హైదరాబాద్

03 ఏప్రిల్,2025 గురువారం|పేజీలు:7

www.epaper.navabhoomi.in


# ఎల్‌ఆర్‌ఎస్ గడువు పెంపు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్‌ఆర్‌ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.



మరోవైపు ఈ ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి.

ఇక ఈ ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్‌ఆర్‌ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్‌ఆర్‌ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

**హెచ్‌సీయూ భూములు.. హైకోర్టు కీలక ఆదేశాలు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. సదరు భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు.

వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు..

ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సదరు భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషనర్లు.. తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది.

ఆ క్రమంలో న్యాయవాది రవి చందర్ తన వాదనలు వినిపించారు. గత ఏడాది అంటే 2024, జూన్‌లో ప్రభుత్వం 54 జీవో తీసుకొచ్చిందని తెలిపారు. ఈ జీవోలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. ఒక వేళ ఆది ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టి వేయాలంటే ముందుగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

అయితే గత కొన్ని రోజులుగా ఈ భూముల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. భారీ వాహనాలు, పెద్ద పరికరాలను వినియోగించి చెట్లను కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టు దృష్టికి న్యాయవాది రవిచందర్ తీసుకు వెళ్లారు.

అలాగే ఈ చర్యలను అడ్డుకొని.. నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. పోలీసులను వినియోగించి.. ప్రభుత్వం ఈ భూమిలో పనులు చేయిస్తుందని చెప్పారు. ఆ క్రమంలో నిబంధనలు ఉల్లంగిస్తూ పనులు నిర్వహిస్తున్నారని హైకోర్టుకి ఆయన వివరించారు.

ఇక వట ఫౌండేషన్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి.. హైకోర్టుకు తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు.

ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని .. ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు.

ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు.

ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# మరోసారి సిట్ విచారణకు శ్రవణ్ రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 2:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు శ్రవణ్ రావు వెళ్లారు. సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే శ్రవణ్‌రావును ఆరున్నర గంటల పాటు పోలీసులు విచారించారు. ఈరోజు మరోసారి ఆయనను పోలీసులు ప్రశ్నించనున్నారు. గత శనివారం శ్రవణ్‌రావును సిట్ బృందం సుదీర్ఘంగా విచారించింది. ఆరున్నరగంటల పాటు విచారించిన సిట్.. శ్రవణ్ రావు నుంచి కొంత సమాచారాన్ని రాబట్టింది. అయితే ఆరోజు పోలీసుల విచారణకు శ్రవణ్ రావు సహకరించకపోవడం, పోలీసులు అడగిన ప్రశ్నలకు దాటవేత ధోరణి అవలంభించడంతో మరోసారి విచారించాలని సిట్ బృందం భావించింది. అందులో భాగంగానే మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కాసేపటి క్రితమే సిట్ విచారణకు శ్రవణ్ రావు హాజరయ్యారు.




కాగా.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు చాలా కీలకంగా వ్యవహరించారని సిట్ బృందం భావిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఆరుగురు నిందితులు ఉండగా.. అందులో ఐదుగురు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారే. కేవలం శ్రవణ్ రావు మాత్రమే ప్రైవేటు వ్యక్తి. అయితే పోలీసుశాఖ వ్యక్తులతో శ్రవణ్ రావు కుమక్కై ఏ విధంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారనే దానిపై సిట్ బృందం ఫోకస్ చేసింది. కొంతమంది కాంటాక్ట్ లిస్టును శ్రవణ్ రావు సీఐబీ అధికారులకు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎవరు ఈ కాంటాక్ట్ నెంబర్స్‌ను సమకూర్చారు, రాజకీయ నాయకులకు సంబంధించిన కాంటాక్ట్ వివరాలతో పాటు వారి సంభాషణలు వినాలని ఎవరు శ్రవణ్‌కు సూచించారు అనే అంశాలపైనే సిట్ బృందం ప్రధానంగా దృష్టి సారించింది. శాసనసభ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డికి చెందిన బంధువుల ఫోన్ నెంబర్లు సేకరించి.. వారి ఫోన్లపై కూడా నిఘా ఉంచినట్లు తెలుస్తోంది.

అలాగే ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు ప్రత్యేకంగా పరికరాలను తీసుకొచ్చి, వాటిని వివిధ ప్రాంతాల్లో సర్వర్ రూంలుగా ఏర్పాటు చేసి అక్కడి నుంచి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా నడిపించారు. శ్రవణ్ రావుకు ఓ మీడియా సంస్థ ఉంది. ఆ మీడియా సంస్థ కార్యాలయంలోనే ప్రత్యేకంగా సర్వర్ రూంలను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచే ఈ వ్యవహారాన్ని నడిపారు. ఈ వ్యవహారంలో శ్రవణ్ రావుకు ప్రణీత్ రావు సహకరించారు. ప్రణీత్ రావు నేతృత్వంలోనే శ్రవణ్‌రావుకు చెందిన కార్యాలయాల్లో ఫోన్ ట్యాపింగ్ పరికరాలను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచే ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారు. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించినందుకు శ్రవణ్ రావు ఏమైనా ఆర్థికంగా లబ్ధిపొందారా.. ఇదే నిజమైతే ఎవరు ఆయనకు ఆర్థికంగా మద్దతు ఇచ్చారు.. అన్న అంశాలపై సిట్ బృందం విచారించనుంది. గత విచారణలో వీటిపై శ్రవణ్‌ను ప్రశ్నించగా.. సరైన సమాధానాలు చెప్పనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి శ్రవణ్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిపించిన సిట్.. ఆయన నుంచి పూర్తి సమాచారాన్ని రాబట్టే పనిలో పడ్డారు. ఈరోజు సాయంత్రం వరకు సుదీర్ఘంగా శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారించే అవకాశం ఉంది

# ఆ భూములను వేలం వేయడం కుదరదు:బండి

**హైదరాబాద్** కంచె గచ్చిబౌలి భూముల పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టు తీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టు లో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు.



# వేసవి తాపాన్ని చల్లార్చేందుకు చలివేంద్ర కేంద్రాలు

### విరాళం అందజేసిన సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యుమానిటీ) సంస్థ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సూరగన



**కూకట్‌పల్లి, ఏప్రియల్ 2, నవభూమి ప్రతినిధి:** వేసవి తాపాన్ని తట్టుకోలేక ఇబ్బంది పడే ప్రయాణికులకు, నడిచి వెళ్లే వాసులకు మానవతా హృదయంతో వసంత్ నగర్ కాలనీవాసులు సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కె పి హెచ్ బి డివిజన్ లోని వసంత్ నగర్ కాలనీ బస్ స్టాప్ దగ్గర ప్రతి వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కాలనీవాసుల సహకారంతో, మహిళా మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతోమందికి ఉపశమనం కలిగిస్తోంది. ఈ చలివేంద్రంలో దాతల సహకారంతో మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచారు. దీనిద్వారా ఎండలో ప్రయాణించే ప్రజలకు స్వల్ప విరామం, హాయిగా గళం తడుపుకునే అవకాశం లభిస్తోంది. ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో నిజాంపేట్ లోని ఏకే సి క్లాసెస్ (ఐఐటి ఇన్స్టిట్యూట్) సంస్థ తమ ఉదారతను చాటుకుంది. "సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ)" సంస్థ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సూరగన ద్వారా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగమవ్వడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి బాల, సుబ్బారావు దంపతులు, సీత మనోహరి తదితరులు పాల్గొని తమ సహాయాన్ని అందించారు. కాలనీవాసుల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ చలివేంద్రం ప్రజలకు మేలు చేసేందుకు మరింత ముందుకు సాగాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు

# హెచ్‌సియు విద్యార్థులపై దుర్మార్గంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు

### ప్రభుత్వాన్ని హెచ్చరించిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 2, నవభూమి ప్రతినిధి :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ప్రభుత్వం వారిపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తే ఊరుకోబోమని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హెచ్చరించారు. హెచ్ సి యు భూములను అమ్మితేనే ఖజానా నిండుతుందా? పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వానికి బాధ్యత లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీ భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం, వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అభివర్ణించారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి ఆక్రమణను తక్షణమే నిలిపివేయాలి. లేనిచో జనసేన ఉద్యమానికి సిద్ధమవుతుంది," అని ప్రేమ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణపై విద్యార్థులు చేస్తున్న నిరసనలకు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని ఎడల విద్యార్థులు, కార్యకర్తలు, జనసేన నాయకులు కలిసి భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు.

# జెఎన్ టియుహెచ్ అడ్మిషన్ నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ బి.బాలు నాయక్

### ■ శుభాకాంక్షలు తెలిపిన బంజారా విద్యార్థి సంఘం నాయకులు




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 02, (నవభూమి ప్రతినిధి) :** జెఎన్ టియుహెచ్ యూనివర్సిటీలో నూతనంగా నియమితులైన అడ్మిషన్ డైరెక్టర్ గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ బి.బాలు నాయక్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బంజారా విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు వారి ఛాంబర్ లో కలిసి పూల కుండిని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బంజారా విద్యార్థి సంఘం నాయకులు భాను ప్రకాశ్ నాయక్, ఆకాశ్ నాయక్ లు మాట్లాడుతూ.. జెఎన్ టియుహెచ్ యూనివర్సిటి లో సీనియరిటీ నీ గుర్తించి సీనియర్ ప్రొఫెసర్ కు డైరెక్టర్ గా నియమించిన వైస్ ఛాన్సలర్ టీ.కిషన్ కుమార్ రెడ్డి కి బంజారా విద్యార్థి సంఘం తరుపున, బంజార విద్యార్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యూనిర్సిటీలో అడ్మిషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి, పిహెడ్ అడ్మిషన్ లో మిగిలిన పిహెడ్ సీట్లు బ్యాక్లాగ్ చేసి తరువతి నోటిఫికేషన్ లో ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు న్యాయం చేసిన వారవుతారని అడ్మిషన్ డైరెక్టర్ ని కోరారు. దీంతో అడ్మిషన్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘం నాయకులు ఎన్.శశి కుమార్, టీ.రాహుల్, డీఎస్ సురేష్ కుమార్,సాయి కిరణ్, జగన్, నాయక్ తదితరుల పాల్గొన్నారు

# రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతనో చెప్పాలి

### ■ వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 02, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి వాటా ఎంతనో చెప్పాలని వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ షాపులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయకుండా, కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూన్న రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి లబ్దిదారుడుకు కేంద్ర ప్రభుత్వం 20కిలోలు, రాష్ట్రం ప్రభుత్వం 4 కిలోలు అందజేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం అంత మేమే ఇస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రేషన్ షాప్ నిర్వాహకులు మోడీ చిత్ర పటాన్నీ ఏర్పాటు చేయాలని లేదు అంటే, తానే ప్రతి రేషన్ షాప్ లో ఏర్పాటు చేస్తాం అని హెచ్చరించారు. మరో వైపు హెచ్.సి.యూ ఘటన పైన కూడా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా రాష్ట్రాలకు పర్యావరణ విపత్తులు గురించి గంటలు గంటలు మాట్లాడుతున్నాడని ఇక్కడ చెట్లు నరికితే తప్పు కదా అని విమర్శించారు. ప్రజలు కూడా ఈ విధ్వంసానికి ఎదురు తిరిగి కలిసి గట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,గోపాల్ రావు, రేపన్ రాజు, రవి, రామకృష్ణ, జయశ్రీ, రేణుక, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ గారు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు

## విద్యార్థిని నిర్బంధించిన నలుగురిపై కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన సీఐ జగదీష్





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (నవభూమి ప్రతినిధి):** విద్యార్థిని నిర్బంధించి చితకబాదిన నలుగురు వ్యక్తులపై జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం సీఐ ఐ జగదీష్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన ఆయన తెలిపిన ప్రకారం వివరాలు.. నోముల బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న శివ అనే విద్యార్థి హాస్టల్ నుండి తప్పించుకుని ఇబ్రహీంపట్నం మంచాల రోడ్‌లో ఉన్న మెగా డీమార్ట్‌లో డబ్బులు చెల్లించకుండా చాక్లెట్ తిన్నాడు. సీసీ టీవీలో చాక్లెట్ తిన్నాడని గమనించిన మెగా డీమార్ట్ యాజమాన్యం ఆ బాలుడిని దుర్భాషలాడుతూ చితకబాదారు. అంతే కాకుండా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం వరకు మెగా డిమార్ట్ యాజమాన్యం బాలుడిని ఓ నిర్మానుష్య గదిలో నిర్బంధించారు. హాస్టల్ డిప్యూటీ వార్డెన్ మధు ఫిర్యాదుతో బాలుడిని చిత్ర హింసలకు గురిచేసిన మెగా డీమార్ట్ యజమాని ముజాహిద్‌తో పాటు బషీర్, చింటూ, షమీర్ అనే నలుగురు వ్యక్తులపై జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ తెలిపారు.

## మల్కాజిగిరి చౌరస్తాలో చలివేంద్రం, ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి




**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ , బి ఆర్ ఎస్ నాయకులు పరశురాం రెడ్డి, అంజయ్య, గంగాధరి కృష్ణ , ఈ గణేష్, వెంకన్న,శ్రీనివాస్ గౌడ్,ఖలీల్,చిన్న యాదవ్,సతీష్ ,శ్రీనివాస్, సత్యనారాయణ, లింగమన్న, సుధాకర్,జనార్ధన్ ,కోటేష్,రవీందర్,వేణు యాదవ్, రాజేష్ గౌడ్, శ్రవణ్ యాదవ్, రజని గౌడ్,కోటేశ్వర, రాములు, సంకురి సాయి, రాము, నటరాజ్, సంతోష్ ,ప్రదీప్, శ్రీకాంత్ యాదవ్,వాసు, మధు, కుమార్, శ్రీకాంత్ గౌడ్, మధు గౌడ్,సాయి కుమార్,సాయి గౌడ్,సూరి, బాలకృష్ణ, చంద్రయ్య పాల్గొన్నారు.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- రాష్ట్ర పారా మెడికల్ వైద్యుల ఐక్యవేదిక అధ్యక్షులు ఉక్కుల అశోక్
- మల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నిరాహారదీక్ష



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరాహార దీక్షకు దిగారు. మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ వైద్యుల ఐక్యవేదిక అధ్యక్షులు ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో పలువురు నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవం ఉన్న ఎమ్మెల్యే రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని, నియోజకవర్గం అభివృద్ధికి పార్టీ అధిష్టానం కృషి చేయాలని అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి ఇస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు వస్తుందని అన్నారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్మానం ఆలోచించి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన అధిష్మానాన్ని కోరారు

## బహుజన రాజ్యాధికారం కోసం

# పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం

- పట్నంలో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు
- పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళులర్పించిన గౌడ సంఘం నేతలు





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (నవభూమి ప్రతినిధి):** బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నేతలు అన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఇబ్రహీంపట్నం గౌడ సంఘం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. నాటి పాలకులను ఎదిరించి, సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని, పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జి శివ గౌడ్, మహేష్ గౌడ్, కిరణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, భాను గౌడ్, శివ గౌడ్, వినయ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొనారు

# రఘురాం నేతను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 2 ఏప్రిల్–** ఎల్బీనగర్ కూడలి వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ చేసేందుకు బొమ్మ రఘురాం నేత వారి బృందం బయలుదేరగా వారిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ అసెంబ్లీలో అభివర్ణించారు. మరి అలాంటి నాయకుడి విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు సృష్టిస్తుంది అని ప్రశ్నించారు. మూడు తరాల ఉద్యమ నాయకుడు, ఆ జన్మాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాజకీయ పదవులను త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా బీసీ కులాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు. 97 ఏళ్ల వయసులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా దీక్ష చేసిన ప్రత్యేక తెలంగాణ వాది కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో అన్ని కుల సంఘాలను, తెలంగాణ ఉద్యమకారులను, రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని ఖచ్చితంగా విగ్రహ ప్రతిష్టాపన చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. హౌస్ అరెస్ట్‌లో ఉన్న బొమ్మ రఘురాం నేత ఇతర నాయకులను వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. హాలో ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఓయూ ప్రొఫెసర్ తాటికొండ రాజయ్య , ఓయూ జేఏసీ చైర్మన్ రాజు నేత, రాపోలు జ్ఞానేశ్వర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ అధ్యక్షులు, తల్లాటి రమేష్ బీసీ కులాల సమన్వయ వేదిక కోశాధికారి, జల్లా నరేందర్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, తంద్ర ఉపేందర యాదవ్, వెంకన్న, కొండల్ గౌడ్, కేవీ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి, పవన్ పవన్ కుమార్, అంజన్ గౌడ్, రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి వివిధ కుల సంఘాల నాయకులు బీసీ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

**బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**






**కాప్రా, ఏప్రిల్ 2,(నవభూమి న్యూస్):** బహుజనుల విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఫేస్ చౌరస్తా ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డగా, తెలుగు తొలి బహుజన చక్రవర్తిగా 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి, ఏడున్నర నెలల పాటు గోల్కొండను ఏలిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని ప్రతి ఏటా అధికారిక కార్యక్రమాలుగా ప్రభుత్వం నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య సంక్షేమ సంఘం నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, మల్లేష్ గౌడ్, సాయిలు గౌడ్, బాలయ్య గౌడ్, అంజయ్య గౌడ్, ఎట్టయ్య గౌడ్, కృష్ణ గౌడ్, నవీన్ గౌడ్, భూపాల్ గౌడ్, మురళి చారి మరియు బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉల్లెం బాలరాజు, సింగు దేవేందర్ కుమార్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ సీత రామ మందిరంలో ప్రత్యేక పూజలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2 :** అల్వాల్ శ్రీ హరిదాస్ మండపంలో లో గల సీతారామ మందిరం లో బుధవారం స్వామివారికి తులసి అర్చన నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తులసి మాలతో ప్రత్యేకంగా అలంకరించారు ఈ కార్యక్రమంలో కందగట్ల సుదర్శన్ రెడ్డి మంత్రవాది శ్రీనివాసరావు పరాంకుశం మాధవ్ రామచంద్ర రావు రాము నాగి తదితరులు పాల్గొన్నారు



# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- **నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దినాకర్**
- **క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**







**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (నవభూమి ప్రతినిధి) :** పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా బుధవారం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల నియోజకవర్గ, మండల పాస్టర్లు, సంఘస్తులు నిరసన వ్యక్తం చేస్తూ, తమ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్, నియోజకవర్గ క్రిస్టియన్ కోఆర్డినేటర్ చెరుకూరి రాజులు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంధి కాదని, అది ముమ్మాటికీ హత్యేనని అన్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావోస్తున్నా ఇంతవరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మరణం అనేక అనుమానాలకు తావుతీస్తుందని, సమగ్ర విచారణ జరిపించి నిజాలు క్రైస్తవ లోకానికి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ మృతిపట్ల కర్రలతో, బూటు కాళ్ళతో కొట్టినట్లు గుర్తులు ఉన్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. ఒక వేళ అది హత్య అయితే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి దేవకుమార్, పాస్టర్స్ ప్రకాష్, కరుణాకర్, రవికుమార్, సంజీవ, పి.క్రిస్టఫర్, అజయ్ కుమార్, జైరాజ్, జయకుమార్, సైమన్ పీటర్, వివిధ సంఘాల క్రైస్తవ సోదరులు, పాల్గొన్నారు

# ప్రజల దాహం తీర్చడానికి ప్రతి కూడళ్ళలో దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- **మల్కాజిగిరి శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి**




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2:** వేషం కాలంలో ప్రతి కూడళ్లలో ప్రజల దాహం తీర్చడానికి దాతలు ముందుకు రావాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం 135 డివిజన్ వెంకటాపురంలోని సుభాష్ నగర్ లో చలివేంద్రమును ప్రారంభించారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో పాటు స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్ మరియు కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ డోలి రమేష్ మోసిన్ శ్రీనివాస్ సంపత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు మర్చిపోలేనివి

- **వర్ధంతి సందర్భంగా నాయకులు ఘన నివాళి**







**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 2 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరు . ఇందిరా గాంధీ చౌరస్తా ఓల్డ్ ఆల్వాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం అల్వాల్ గౌడ సంఘ సభ్యులు, రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు గౌడ సంఘం ప్రతినిధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి సేవలను కొనియాడారు . అధికారం పేరుతో సాగే అరాచకాలను ఎదురు తిరిగి ఎదిరించిన ధీరుడు బడుగులు ఏకమైతే బహుజన రాజ్యం సాధ్యమని నిరూపించిన వీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి సత్తయ్య గౌడ్ నీమూరి సాయిరాం గౌడ్ శరత్ కుమార్ వేణుగోపాల్ గౌడ్ అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మల్లేష్ కృష్ణ స్థానిక నాయకులు నాగేశ్వరరావు ఉదయ్ కుమార్ వీనస్ మేరీ శకుంతల నాయుడు రమాదేవి నిర్మల పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న వీరత్వం నేటి యువతకు ఆదర్శం

## మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 2 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరత్వం నేటి యువతరానికి ఆదర్శమని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇందిరాగాంధీ స్టాచు ఓల్డ్ అల్వాల్ లోని ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు . కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, తో పాటు కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం ముఖ్య నిర్వాహకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఏ బ్లాక్ అద్యక్షులు అశోక్ రెడ్డి , కో కన్వీనర్ సి ఎల్ యాదగిరి , కాలనీ ప్రెసిడెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , సాయిరాం గౌడ్ , సురేందర్ రెడ్డి , ఉదయ్, సంతోష్ రెడ్డి ,శ్రీశైలం యాదవ్, మహిళ అధ్యక్షురాలు వీనస్ మేరీ ,శశికళ, నిర్మల, సత్తయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, వేణుగోపాల్ గౌడ్, శరత్ గౌడ్, మల్లేష్ గౌడ్, కృష్ణ గౌడ్ గారలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిరి. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల విప్లవ వీరుడని, తెలంగాణలో తొలి బహుజన రాజ్య స్థాపకుడు అని, మొగలు పాలకుల గుండెల్లో సింహ స్వప్నం చూపించిన పోరాట వీరుడని కొనియాడిరి

# శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకి ఆలయ కమిటీ వారి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల గ్రామంలోని శ్రీశ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పార్వతీ పరమేశ్వర కళ్యాణంలో ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఉండాలని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, బాలప్ప, ప్రవీణ్ మహిళ అధ్యక్షురాలు సుజాత యాదవ్, అశ్విని, శోభా రెడ్డి, జయమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లిలో పాపన్న గౌడ్ వర్ధంతి

**టేకులపల్లి ఏప్రిల్ 2 నవభూమి ప్రతినిధి:** సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతిని మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వద్దగల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ధర్మయ్య గౌడ్ కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో

# నేడు సువర్ణ జయంతి భవనం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథిగా జెఎన్‌టియుహెచ్ ఉపకులపతి డాక్టర్. టి. కిషన్ కుమార్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 2, నవభూమి ప్రతినిధి:** జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ లోని సువర్ణ జయంతి భవనం ప్రారంభోత్సవం నేడు (ఏప్రిల్ 3, 2025) ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకకు జె ఎన్ టి యు హెచ్ ఉపకులపతి డాక్టర్. టి. కిషెన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ఉదయం 9:16 గంటలకు ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఉదయం 8:45 నుండి గంటలకు జేఎన్టీయూహెచ్, కుకట్పల్లి, హైదరాబాద్ లోని సువర్ణ జయంతి భవనం వద్ద సమావేశం ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఈ కొత్త భవనం విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు నిర్మించబడింది. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా దీనిని భావిస్తున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు విశ్వవిద్యాలయ అధికారులచే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇది జేఎన్టీయూహెచ్ లోని విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి మైలురాయి సంఘటనగా నిలుస్తుందని విశ్వవిద్యాలయం వర్గాలు తెలియజేశాయి



# ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న పాలకులు

## 6న సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సభ

- యాదమ్మ నగర్‌కు గద్దర్‌కు ఎనలేని అనుబంధం
- గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్య కిరణ్
- గోడపత్రిక ఆవిష్కరణ

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2 :** అల్వాల్ లోని పాలమూరు సంఘం యాదమ్మ నగర్‌కు గద్దర్‌కు విడదీయరాని బంధం ఉందని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ చెప్పారు . బుధవారం ఏప్రిల్ 6 న ప్రజా యుద్ధనౌక గద్దర్ పై మీద కాల్పులు జరిపిన రోజు అందుకు నిరసనగా సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము. ప్రశ్నించే గొంతులో పాలకుల అణచివేత అనే అంశం పైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాలమూరు యాదమ్మ నగర వాసులు అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యాదమ్మ నగర్ చౌరస్తాలో గద్దర్ విగ్రహం వద్ద గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ పాలమూరు ప్రాంత వాసులతో గద్దర్ కు గత 40 సంవత్సరాలుగా అనుబంధం ఉందని వారి ఆదుకొని యాదమ్మ నగర్ లో గుడిసెలు వేయించి వారికోసం స్కూలు ఏర్పాటు చేయించాలని. వారి సంక్షేమంకోసం అడుగడుగునా వారికి అండగా నిలిచారని గద్దర్ కుటుంబంతో పాలమూరు వాసులకు ఎనలేని అనుబంధం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాలమూరు ప్రజల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు



# హెచ్ సీయూ విద్యార్థులపై లాఠీ చార్జ్

- వెంటాడి.. వేటాడి.. కర్రలతో కొట్టిన పోలీసులు
- విద్యార్థుల ఆందోళనకు చేయి కలిపిన అధ్యాపకులు
- పోలీసుల అరాచకంపై మండిపడ్డ పలువురు నేతలు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2:** సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులపై పోలీసులు విరుచుకుపడ్డారు. తప్పించుకోవడానికి వీలు లేకుండా పోలీసులు తాళ్లతో అడ్డుగా నిలిచి వేటాడి వెంటాడి విద్యార్థులను చితకబాదారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీతో సహా ఇతర విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళన రోజు రోజుకూ ఉధృతం అవుతోంది. యూనివర్సిటీ క్యాంపసులో బుధవారం విద్యార్థుల నిరసన ర్యాలీకి అధ్యాపకులు, ఉద్యోగులు మద్దతుగా నిలిచారు. క్యాంపస్ లోపల శాంతియుతంగా ర్యాలీ కొనసాగిస్తున్న విద్యార్థులపై పోలీసులు రెచ్చిపోయి కొట్టడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళనకు సమాజం నుంచి మద్దతు పెరుగుతోంది. 400 ఎకరాల్లో ఉన్న ప్రకృతిని విధ్వంసం చేయవద్దని విద్యార్థులు కోరుతున్నారు. విద్యార్థుల ఆందోళనకు భారతీయ జనతా పార్టీ, వాటి అనుబంధ సంస్థల నుండి పూర్తి స్థాయిలో మద్దతు ఉండగా కాంగ్రెస్, సిపిఐ మినహా ఇతర పార్టీలు కూడా సంఘీభావం తెలిపాయి. ఎన్.ఎస్.యు.ఐ. మినహా ఇతర విద్యార్థి సంఘాలు కూడా పూర్తిస్థాయిలో ఆందోళనకు దిగాయి. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది మద్దతుగా నిలిచారు. ఆ 400 ఎకరాల భూమిలో జెసిబి యంత్రాలతో చదును చేస్తున్న ప్రాంతం వైపు విద్యార్థులు వెళ్లడానికి ప్రయత్నించడంతో పోలీసులు రెచ్చిపోయి లాఠీ ఛార్జ్ చేశారు.







పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు, మేధావులు, నేతలు మండిపడుతున్నారు.

## ప్రభుత్వం పాఠశాల గదుల నిర్మాణం కోసం20గుంటల స్థలం కేటాయింపు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి ప్రభుత్వ పాఠశాలకు తరగతుల గదుల నిర్మాణం కోసం 20 గుంటల స్థలం కేటాయిస్తూ కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు ఇవ్వడం పై ఎమ్మార్వో కి పోల్ సింగ్ అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి మరియు లా ఆఫీసర్ చంద్రావతి, ఎంఈఓ గారికి ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. దాదాపు 5 నెలలుగా పలుమార్లు అధికారులను కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ కలెక్టర్ ఆఫీస్ సానుకూలంగా స్పందించి వాటర్ వర్క్స్ నుండి అదనంగా ఉన్న 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతుల కోసం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## చిత్రగుప్త ఛానల్ గిరిపై దాడి





**హైదరాబాద్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** కొన్ని రోజులుగా గిరీష్ సంజయ్ టీ మధ్యలో మాటల యుద్ధం జరుగుతుంది. గతవారం మాదాపూర్ లో గిరీష్ కు చెందిన చిత్రగుప్త ఛానల్ పై రెండుసార్లు దాడులు చేయడం, మాదాపూర్ పిఎస్ లో కూడా కేసు నమోదు అయ్యాయి. రాత్రి గిరీష్ నివసించే అత్తాపూర్లో అపార్ట్మెంట్లో ప్లాట్ పై 200 మంది ఆకస్మికంగా దాడి చేసి గాయపరచడం హాస్పటల్లో చేర్పించడం జరిగింది. రాజేంద్రనగర్ పోలీసులు ఇప్పుడే ఏఫ్ఐఆర్ నమోదు చేస్తున్న అని చెప్పడం విడ్డూరం.

## 13న ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో మున్నూరు కాపు రణభేరి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ :(నవభూమి ప్రతినిధి)** మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరుగు మున్నూరుకాపు రణభేరి కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ , మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ గారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బుర్గ లక్ష్మీనారాయణ తో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు., ఈ కార్యక్రమాని మున్నూరు కాపు కుల సభ్యులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు బత్తుల రాములు, పుప్పాల ప్రభాకర్, ముకుంద రావు, తాటి రవి కుమార్, కృష్ణంగారి ప్రకాష్, అమరం శ్యాం కుమార్, రామిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు దొంగతనాలకు పాల్పడుతున్న విద్యార్థులు

**పాల్వంచ ఏప్రిల్ 2 నవభూమి ప్రతినిధి:** స్థానిక ఆశ్రమ గిరిజన బాలుర హాస్టల్లో ఉంటూ, చదువుకుంటున్న విద్యార్థులు చిరు దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటన ఒకటి మంగళవారం వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. భద్రాచలం ప్రధాన రహదారి కి అనుకోని ఉన్న బాలుర హాస్టల్లో ఉంటూ, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో నలుగురు విద్యార్థులు చిరు తిండ్లకు అలవాటు పడి,

## మహనీయుల జయంతులకు
## ప్రభుత్వం తరపున సుందరీకరణ ఏర్పాట్లు చేయాలి

- జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంఘం
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2 :** మహాత్మ జ్యోతిబాపూలే భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్. విశ్వ రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొనుటకు ప్రభుత్వం తరపున పువ్వులతో సుందరీకరించవలసిందిగా జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దళితురత్న పోతరాజుశ్రీనివాస్ కోరారు. బుధవారం బోయిన్పల్లి లోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు . మహనీయులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5న , మహాత్మ జ్యోతిబాపూలే ఏప్రిల్ 11న , విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న ఉన్నందున వారిని గౌరవించడం కోసం ఆయా తేదీల్లో ప్రభుత్వం తరపున అధికారికంగా సుందరీకరణ చేసి నివాళి అర్పించవలసిందిగా ఇందుకు కావలసిన చర్యలు తీయవలసి తీసుకోవాల్సిందిగా పోతరాజు శ్రీనివాస్ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే మరి శేఖర్ రెడ్డిని కోరారు. అనంతరం అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై మెమొరడం సమర్పించారు కార్యక్రమంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంఘం . ఉపాధ్యక్షులు గుమ్మడి బాల నరసింహా సెక్రెటరీ జక్కుల భాగ్యమ్మ .ట్రెజరర్ మేకల రమేష్‌లు ఉన్నారు

## శ్రీరంగవరంలోని జనప్రియ వెంచర్ పరిశీలన

- గుండ్ల పోచంపల్లిలో ఊర్జిత హెూమ్స్ చేపడుతున్న పనుల పరిశీలన
- ఉర్జిత హెూమ్స్ సంస్థలకు నోటిసులు ఇస్తాం
- ఇన్‌చార్జీ ఎం ఆర్డీఓ సునిల్ కుమార్
- నవభూమి వార్తకు స్పందన

**మేడ్చల్ - ఏప్రిల్ 2 : ( నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జీ ల్లాలో ప్రభుత్వ భూములు హాంఫట్ నవభూమి దినపత్రిక ప్రచురించినవార్తకు మేడ్చల్ ఇంచార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్ స్పందించారు. శ్రీరంగవరంలోని 218 సర్వే నెంబర్లు ఆలయ భూముల తో పాటు ప్రభుత్వ భూములను జనప్రియ ఆక్రమణ చేసిందంటూ ప్రచురించిన కథనానికి మేడ్చల్ ఇంచార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు అమర్చినప్పటికీ హద్దులు పెట్టకపోవడం పై విమర్శలు వచ్చాయి. ఈ విషయం నవభూమి లోదినపత్రిక వెలుగులోకి తీసుకురావడం తో మేడ్చల్ ఇంచార్జ్ తహసిల్దార్ కబ్జాకు గురైనా స్థలాలకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గుండ్ల పోచపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఊర్జిత హెూమ్స్ ప్రభుత్వ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించింది అంటూ నవభూమి దినపత్రిక ప్రచురించిన వార్త కు మేడ్చల్ ఇంచార్జ్ తహసిల్దార్ స్పందించారు. సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఊర్జిత హెూమ్స్ కు నోటీసులు అందజేసి 136 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోమని మేడ్చల్ ఇంచార్జ్ సునీల్ కుమార్ తెలిపారు.









## ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..లి లిఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని



పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

# 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు



**మేడ్చల్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** ఎల్ఆర్ఎస్ చెల్లింపు గడువును ఈ నెల 30 వరకు పొడిగించిందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. మార్చి 31 వరకు గడువు పూర్తయినప్పటికీ ఎల్ఆర్ఎస్ చెల్లించేందుకు గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని కమిషనర్ తెలిపారు. ఆర్ఎస్ రుసుంపై 25 శాతం తగ్గింపు సమయం పొడిగించిందని ఈ అవకాశాన్ని మేడ్చల్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కోరారు

# సుభాష్ చంద్రబోస్ నగర్‌లో పార్క్ స్థలం కబ్జా





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 2:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ ల్యాండ్ మార్కు ధర్జాగా పట్టపగలు పార్క్ చుట్టు ప్రక్కల ఉన్న ప్రహరి గోడలను తొలగించారు. పార్క్ స్థలం కబ్జా విషయంలో వెనుకాల రాజుకీయ నాయకులు మద్దతుతో పార్కు కబ్జా చేసేందుకు చుట్టు గోడలను తొలగించారు.కుత్బుల్లాపూర్ కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోని పార్క్ స్థలంను కాపాడాలి నీ స్థానికులు కోరారు

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ విజయవంతం

## కూకట్‌పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి

**కూకట్‌పల్లి, ఏప్రియల్ 2, నవభూమి ప్రతినిధి:** పేద మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందజేస్తున్న సన్న బియ్యం పంపిణీ విజయవంతం అయ్యిందని కూకట్పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. ఈ పథకం విజయవంతంగా అమలవుతున్నప్పటికీ, దీనిని ప్రజలకు తెలియకుండా మీడియా దృష్టిని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైంది. కానీ, దీనిపై బి ఆర్ ఎస్ పార్టీ ప్రశ్నించడంలేదన్నారు. హైదరాబాద్‌లో చెరువుల కబ్జాపై కూడా బిఆర్ఎస్, బిజెపి ల మధ్య పొత్తు ఉందని, ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో పేద ప్రజలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం అమలులో ఉన్నప్పటికీ, కొన్ని వర్గాలు దీన్ని ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయంటూ ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణపై బీజేపీ సైలెంట్‌గా ఉండడం విమర్శలకు తావిస్తోంది. గత బి.ఆర్.ఎస్ పాలనలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వాటిపై స్పందించలేదన్నారు. ఎందుకంటే వీరి మధ్య లోపాయి కారి ఒప్పందం ఉందన్నారు. అధికారం పోయింది కాబట్టి విద్యార్థుల సమస్యలను రగిలించి రాజకీయ ప్రయోజనాలు ఆశించే ప్రయత్నం జరుగు తోందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం నిలిపివేయడం వల్ల ప్రజలకు సరైన సంక్షేమ కార్య క్రమాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు




# సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రాత్మకం

## ■ పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 2:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కళ్యాణ మండపంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, డిఎస్ఓ శ్రీనివాస్, ఏఎస్ఓ పుల్లయ్య, డిఎం గోపీకృష్ణలతో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పండుగ రోజు ప్రారంభించి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్, విటమిన్ బి-12, ఫోలిక్ ఆసిడ్ లు ఉన్నాయని, అందరికీ మంచి పోషకాలు లభిస్తాయని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తామని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే ఇతర పేద కుటుంబాలకు అండగా నిలిచినవారు అవుతారని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి రూ.16,600 కోట్ల నిధులు మంజూరు చేశారని, మరో రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వైరాలో ఏప్రిల్ 13న టియుసిఐ జిల్లా మహాసభలు

## ■ జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ




**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 2 :** టి యు సి ఐ ఈ నెల 13న వైరా పట్టణంలోని కామిశెట్టి కల్యాణ మండపం లో కామ్రేడ్ ఆడెపు రామారావు నగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం సత్తుపల్లిలో జేవియర్ ఓసీ, సమంత క్యాంపు లో, మున్సిపల్ వర్కర్స్ తో గ్రూప్ మీటింగ్ నిర్వహించి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ సత్తుపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 400 మంది కార్మిక ప్రతినిధులు, జిల్లాలో 7 ఏరియా కమిటీలు, 1సింగరేణి బొగ్గుబావి బ్రాంచి కమిటీ నుండి మహాసభలకు హాజరవుతున్నారన్నారు. ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరుగుతుందన్నారు. దేశంలో రాష్ట్రంలో సంఘటిత, సంఘటనంగా కార్మికులు ఎదుర్కొన్న సమస్యలను సవాళ్లను టియుసిఐ ఎప్పటికి అధ్యయనం చేస్తూ పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాల సవరణ, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే క్రమంలో కార్మికుల పక్షపాతిగా నిరంతరం పనిచేస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం విద్యుత్, అంగన్వాడీ, హమాలి, మున్సిపల్, మధ్యాహ్న భోజనం, ఆశ వర్కర్లు, కేజీబీవీ భవన నిర్మాణ కార్మికులు, మిషన్ భగీరథ, మోటర్, సింగరేణి, గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పనిచేస్తూ వారి హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణ చర్చించడం కొరకు ఈనెల 13వ తేదీన వైరా లో జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికుల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ పూచ్చి రవి పుల్లారావు ,ప్రతాప్ ,పోతురాజు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ కట్ల ప్రసాదు ,గేగా సురేష్, కనకయ్య, మల్లికార్జున రావు,తదితరులు పాల్గొన్నారు

# నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్

## ■ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్

**పాల్వంచ ఏప్రిల్ 2 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని చంద్రరాజేశ్వరరావు భవన్ లో బుధవారం ఏఐ ఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అజిత్ పాల్గొని మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సంబంధించిన 400 ఎకరాల భూమి వేలాన్ని నిలిపి వేయాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రేపు జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చా రు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని, వేలం వేసేందుకు సిద్ధమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అయన అన్నారు.

యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరం గా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగ శాలలకు, అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుందన్నారు. కెసిఆర్ ను తల పించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని, ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించి విద్యార్థులని అని కూడా చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత విద్యార్థి సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, నాయకులు నితిన్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.